## ఘాట్ రోడ్డులో కొండ చరియను ఢీకొన్న కాకినాడ ఆర్టీసీ బస్సు

రంపచోడవరం అక్టోబర్ 19 ప్రభాత వార్త : మారేడుమిల్లి ఘాట్ రోడ్డులో కొండ చరియను ఢీకొన్న కాకినాడ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు బ్రేక్ ఫైల్యూర్ అవ్వడంతో ఈ సంఘటన చోటు చేసుకొంది అని ప్రయాణికులు చెబుతున్నారు డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించడం వల్ల పెద్ద ప్రమాదం తప్పిందని అన్నారు ఈ ప్రమాదంలో ప్రయాణికులకు స్వల్ప గాయాలు అయ్యాయి వీరిని 108 ద్వారా మారేడిమిల్లి ఆసుపత్రికి తరలించారు ఘటనలో డ్రైవర్ బస్సులో ఇరుకుకొనిన్నారు మారేడుమిల్లి లారీ యూనియన్ యాజమాన్యం మరియు మారేడుమిల్లి పోలీస్ అద్వర్యం లో సహాయక చర్యలు అందించి బస్సులో ఇరుక్కున్న డ్రైవర్ను బయటకు



తీసి వైద్య సేవ నిమిత్తం మారేడుమిల్లీ ఆసుపత్రికి తరలించారు.

## శ్రీ లక్ష్మీ నరసింహ యువత ఆర్థికసాయం, నిత్యావసర వస్తువులు...

సఖినేటిపల్లి అక్టోబరు 19, ప్రభాత వార్త: సఖినేటిపల్లి మండలం లోని అంతర్వేది దేవస్థానం గ్రామం లో శ్రీ లక్ష్మీ నరసింహ యువత స్థాపించారు. సేవా కార్యమాల్లోనూ చురుగ్గా పనిచేస్తుంది. అంతర్వేది దేవస్థానం గ్రామంలో ఖానాషాప్ లోగల తాడి రామారావు ఇటీవల మరణించారు. బార్య, కొడుకు,కూతురు వారి చాలా నిరుపేదకుటుంబం, వీరికి యువత సభ్యులు సహాయం చెయ్యాలని బావించి, వారి కుటుంబం నకు భియంబస్తా, కిరణా, కాయగూరలు, 3000 రూ.లు, సహాయము చేసినారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మి నరసింహ యువత సభ్యులు పాల్గొనినారు.



# సమస్యల పరిస్కారానికి కృషి
# జెడ్పీటీసీ వడుగుల జ్యోతి

రాజవొమ్మంగి, అక్టోబరు 19, ప్రభాతవార్త : రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల బాలికల జూనియర్ కళాశాలలో బుధవారం జెడ్పీటీసీ పర్యటించారు. త్రాగునీటి సమస్యను గుర్తించారు. కలెక్టర్ గారికి సమస్యను తెలిపి నిధులు మంజూరు చేయమని కోరగా అందుకు సానుకూలంగా స్పందించారు. ఎస్టిమేషన్ తయారుచేయాలని చెప్పగా సంబధిత త్రాగునీటి ప్లాంట్ పునరుద్దరణ పనుల ఎస్తిమేషన్స్ పై ప్రిన్సిపాల్, అధికార్లుతో చర్చించారు .సంభంధిత త్రాగునీటి ప్లాంట్ పరిశీలించారు. కాలేజీ బాలికల చదువులపై ఆరా తీసి మీకు అన్నిరకాల సౌకర్యాలకు కృషి చేస్తున్నామని శ్రద్ధగా చదివి. ఉన్నత స్థానాలు పొందాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు రగ్గు, కంబళి, పుస్తకములు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయమోహన్ రావు, వైఎస్ఆర్సీపీ నాయకులు కనిగిరి వీరబాబు, అంకం రవికుమార్ పాల్గొన్నారు

## మోతుగూడెం లో 80 కేజిల గంజాయి పట్టివేత

మోతుగూడెం ప్రభాతవార్త అక్టోబరు:19 అల్లూరి సీత రామరాజు జిల్లా పోలీసు ఉన్నతాధికారుల సూచనల మేరకు చింతూరు మండలం మోతుగూడెం సబ్ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వాసంశెట్టి. సత్తి బాబు తన సిబ్బంది తో కలిసి లక్కవరం జంక్షన్ వద్ద వాహనాల తనికి చేస్తుండగా తులసిపాకల వ్యూ పాయింట్ నుండి హర్యానా రాష్ట్రం నకు మారుతీ బ్రీజా కారు నెంబరు (డి.ఎల్ 4 సి.ఏ.ఎక్స్ 7942) లో 4 ప్లాస్టిక్ బ్లాగులలో 80 కేజి ల గంజాయిని తరలిస్తుండగా పట్టుకోవడం జరిగినదని దిని విలువ సుమారు రెండు లక్షల నలభై వేల రూపాయలు ఉంటుందన్నారు. తరలిస్తున్న ఇరువురు ముద్దాయిలు ధర్మేంధర్ రామ్ జీత్ లను అరెస్టు చేసి రంపచోడవరం కొర్టుకు తరలిస్తున్నట్లు తెలిపారు. వీరిలో ముగ్గురు హర్యానా కి చెందిన వారు కాగా మరో ఇద్దరు ఒడిష రాష్ట్రం నకు చెందిన వారు. వారిలో ముగ్గురు



ముద్దాయిలు పరారీ లో ఉన్నారన్నరు. ఈ కార్యక్రమం లో ఏఎస్సై పట్టాభి రామయ్య హెడ్ కానిస్టేబుల్ సత్తి బాబు రాజేశ్వరరావు కానిస్టేబుల్ శివ ప్రసాద్ మురళి మరియు ఏ. ఆర్. సిబ్బంది పాల్గొన్నారు.

## అంకంపాలెం లో రాజమహేంద్రవరం జిఎస్ఎల్ చే
## ఉచిత మెగా దంత, కంటి వైద్య శిబిరం

ఆత్రేయపురం, అక్టోబర్ 19( ప్రభాతవార్త ) : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం అంకంపాలెం గ్రామంలో బుధవారం రాజమహేంద్రవరం జిఎస్ఎల్, ఎన్టీఆర్ హెల్త్ ట్రస్ట్ ల సహకారంతో కరుటూరి శ్రీనివాస్, బాపనమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా దంత వైద్యం మరియు కంటి వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 500 మంది రోగులకు జి ఎస్ ఎల్ డెంటల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గోవింద్ రాజ్ కుమార్ ఇతర వైద్య బృందం వారిచే రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో అంకంపాలెం గ్రామ సర్పంచ్ రాజు, ఉప సర్పంచ్ కరుటూరి విశ్వేశ్వరి, మాజీ సర్పంచ్ కరుటూరి నరసింహారావు, స్థానిక ప్రముఖులు కరుటూరి వరప్రసాద్, నల్ల సాని సోమేశ్వరరావు, గుల్లపల్లి శ్రీను, శ్రీనివాస్, హరిబాబు, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.



## జనం కోసం జనసేన. గాదెలపాలెంలో మొక్కల పంపిణీ.

గోకవరం అక్టోబర్ 19 ప్రభాత వార్త : జనం కోసం జనసేన 324వ రోజులో భాగంగా జనసేన వనరక్షణ మొక్కల పంపిణీ కార్యక్రమం గోకవరం మండలం గాదెలపాలెం గ్రామంలో జరిగింది. కార్యక్రమంలో భాగంగా ఈ రోజు 700 మొక్కలు పంచడం జరిగింది. నేటి వరకు నియోజకవర్గం మొత్తంగా 82795 మొక్కలు పంపిణీ చేయడం జరిగింది. 325వ రోజు రేపు మధ్యాహ్నం 2 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు గోకవరం మండలం గోకవరం గ్రామంలో జనం కోసం జనసేన కొనసాగుతుంది అవకాశం ఉన్న జనసైనికులు అంతా రేవటి కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నము ఈరోజు కార్యక్రమాన్ని విజయవంతం చేసిన గోకవరం మండల ఉపాధ్యక్షులు దారా శ్రీను తుమ్మలపల్లి ప్రేమ సాగర్ , తిర్లావు బెన్ని దేశాల నరేష్ , వీరపురాజుల భద్ర , గులుగుల శ్రీను దూది వీరబాబు , పిల్లి రాజు , దేశాల అభిలాష్ మేడిపూడి సూర్యప్రకాష్ , చీకట్ల సురేష్ పనసకాయల మురళి తుపాకుల లక్ష్మీనారాయణ మర్ల రాజ్ కుమార్ నరుకుల దొరబాబు , దేశాల జశ్వంత్ లావేటి గణేష్ వరసాల వెంకట కొల్లి సత్యనారాయణ పనసకాయల వెంకటరత్న, పీతా సతీష్ పీతా హరీష్ , పనసకాయల శ్రీను , తుపాకుల ప్రభు , పనసకాయల వెంకటరమణ కూరాకుల దత్తసాయి గల్లా చరణ్ దేశాల రవితేజ కొల్లి భద్రం , దేశాల దుర్గారావు , గోనేడ నుండి నల్లంశెట్టి చిట్టిబాబు వల్లభశెట్టి నాని బూరుగుపూడి నుండి కోడి గంగాధర్ మండల జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు


**KAKINADA MUNICIPAL CORPORATION**
**'e' PROCUREMENT NOTIFICATION**

**Roc No. E-7009/2022/E2.** **Dated:19-10.2022.**

Tenders invited through ap 'e' procurement platform for 26 works with an estimated contract value of **Rs. 1,76,92,727/-** from the eligible contractors in the following manner.

**Tweleve Works for an amount of Rs.73,98,335/-**

Last date and time for downloading bid documents: 26.10.2022 upto 10-00 AM
Last date and time for submission of bids: 26.10.2022 upto 10-30 AM

**Fourteen Works for an amount of Rs.1,02,94,392/-**

Last date and time for downloading bid documents: 31.10.2022 upto 10-00 AM
Last date and time for submission of bids: 31.10.2022 upto 10-30 AM

Tender Inviting Authority: **Commissioner, Municipal Corporation, Kakinada**
**Mail: kkd_mplcorn@yahoo.com, Call Centre Phone: 0884-2357722**
Further details can be seen at 'e'procurement market place @ **www.apeprocurement.gov.in**

Sd/- **K.Ramesh,**
Commissioner,
Municipal Corporation, Kakinada


## పూలపల్లి ని సందర్శించిన కంచి కామకోటి పిఠాధిపతి

బిక్కవోలు ప్రభాత వార్త అక్టోబర్ 19 : బిక్కవోలు మండలం పూలపల్లి గ్రామంను కంచి కామకోటి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విజయేంద్ర సరస్వతి స్వామి సందర్శించడం జరిగింది. గ్రామంలోని భక్తుల కు అనుగ్రహ భాష్యం చేసి ఆశీస్సులు అందజేశారు. ధర్మ ప్రచార యాత్ర చేస్తూ పూలపల్లి గ్రామం విచ్చేశారు. గ్రామంలో ముందుగా స్వామికి భక్తులు పూర్ణకుంభ స్వాగతం మంగళవాయిద్యాల తో ఘన స్వాగతం పలికారు. గ్రామంలోని శివాలయాన్ని సందర్శించి పూజలు చేశారు. తుల్య భాగ నదిని సందర్శించి ముగ్ధులయ్యారు. హైస్కూల్ ని సందర్శించి విద్యార్థులకు ఆశీస్సులు అందించారు. గ్రామ వీధులలో భక్తులకు ఆశీస్సులు అందించారు. వేద పాఠశాలను సందర్శించి వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండారు రమ్య శివ, మండల వైయస్సార్ సి పీ



కన్వీనర్ పోతుల ప్రసాద్ రెడ్డి (బుజ్జి) అంబటి రామకృష్ణ రెడ్డి, ఉపద్రష్ట సీతారామ శాస్త్రి, మహీధర రంగ బాబు,పెంకే గోవిందు తదితర భక్తులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పరమైన పనులకు
## ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేయాలి

కోరుకొండ అక్టోబర్ 19 (ప్రభాతవార్త) అభివృద్ధి పరమైన పనులకు ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేయాలని కోరుతూకోరుకొండ సర్పంచుల సమైక్యా తరపున జిల్లా పంచాయతీ అధికారికిఒకమెమోరాండం అందజేశామని మండల సర్పంచుల సమైక్యా అధ్యక్షులు కడియాల పాపారావు, ఉపాధ్యక్షులు వెంటపాటి దుర్గారావు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. మండలంలో గ్రామ సర్పంచ్ లుగా ఎన్నికైననాటినుండి గ్రామపంచాయతీలో సాధారణ నిధులు గ్రాంట్లు అందుబాటులో లేకపోవడం వల్ల గ్రామపంచాయతీ పరిధిలో సాధారణ పరిపాలన చేయుటకు చాలా ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. ఎటువంటి గ్రాంట్లు లేక అభివృద్ధి పరమైన పనులు చేయుటకు ప్రభుత్వ సహకారం లేకపోవడం వలన గ్రామాలలో మా పనులు చేయలేదని ప్రజలు అడుగుతుంటే వారికి సమాధానంచెప్పుకోవడానికి చాలా ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. తాము సర్పంచ్ లుగా ఎన్నికైన నాటి నుండి గ్రామాల్లో ఎటువంటి అభివృద్ధి జరగలేదని ప్రజలు మాపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని అన్నారు. పంచాయతీలో గ్రాంట్లు సకాలంలో పడక క్లాస్ మిత్ర జీతాలు



తాము చెల్లిస్తున్నామన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో 14,15వ ఆర్థిక సంఘం నిధులు కరెంట్ బిల్లుల పేరుతో గ్రాంట్లు వెనక్కి లాగిన తర్వాత కూడా 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల అయిన గ్రాంట్ కనీసం 50% కరెంటు బిల్లుక్రింద జమ చేయవలసినదిగా మమ్మల్ని ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు. ప్రభుత్వ అధికారులు గ్రామపంచాయతీల పై దృష్టి పెట్టి పంచాయతీల్లో పాలన సరిగా జరగాలంటేపంచాయతీలకు ఇవ్వవలసిన గ్రాండ్లను పూర్తి శాతం ఇప్పించవలసిందిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని గ్రామపంచాయతీ సర్పంచులు పాల్గొన్నారు.

## పునరావాస కాలనీలో నిర్వాసితులు సమస్యలు పరిష్కరించండి
## ఎంపీటీసీ తుర్రం జగదీష్ దొర

దేవీపట్నం అక్టోబర్ 19(ప్రభాతవార్త): పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులు ఎదుర్కొంటున్నా సమస్యలు పరిష్కరించాలని దేవారం/శరభవరం ఎంపీటీసీ తుర్రం జగదీశ్ దొర దేవీపట్నం మండల రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ ని కలిసి వినతిపత్రం అందజేశారు.. ఈ సందర్భంగా ఎంపీటీసీ తుర్రం జగదీష్ దొర మాట్లాడుతూ ముఖ్యంగా నిర్వాసితుల ఇళ్ళకు ఇంటినెంబర్లు కేటాయించాలని కోరారు. భీంపల్లి 3 ఆర్%ఆ%ఆర్ కాలనీ తాళ్లూరు గ్రామంలో ఇంటింటికి ఇంటి నెంబర్లు కేటాయించకపోవడంతో ప్రభుత్వ పథకాలకు అనర్హులు అవుతున్నారన్నారు. కావున తక్షణమే తహశీల్దార్ స్పందించి కాలనీలో నివాసం ఉంటున్న 36 ఇళ్ళకు ఇంటి నెంబర్లు కేటాయించాలని మరియు నిర్వాసితులు ఇళ్లు మొత్తం ఊట ఎక్కిపోతున్నాయని కావున గ్రావెల్ మట్టి వేయాలని త్రాగడానికి మంచినీటి ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేయాలని అలాగే 18



సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు ఆర్ & ఆర్ ప్యాకేజీ వర్తింపచేయాలని వివరించారు. ఈ సమస్యలపై తహశీల్దార్ సానుకూలంగా స్పందించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి భూసేకరణ పనులను సబ్ కలెక్టర్ తనిఖీ

రాజవొమ్మంగి, అక్టోబరు 19, ప్రభాతవార్త : రంపచోడవరం మండలం ఐ. పోలవరం నుండి గంగవరం, అడ్డతీగల, రాజవొమ్మంగి మండలాలు మీదుగా వెళ్లే 516 ఈ జాతీయ రహదారి నిర్మాణానికి ఇప్పటికే సర్వే పూర్తి చేసిన భూసేకరణ పనులను రంపచోడవరం నూతన సబ్ కలెక్టర్ శుభం బన్సల్ బుధవారం పరిశీలించారు. చేరుకుంపాలెం నూతన సచివాలయ భవనాలను చూసారు. జడ్డంగిలో గ్రామ ప్రారంభం నుండి చివర వరకూ నడిచి పరిశీలించి, గ్రామంలో నెల్లిపూడి సత్యనారాయణ ఇంటి స్లాబ్ పై భాగానికి ఎక్కి చూడటం జరిగింది. దూసరపాము, రాజవొమ్మంగి గ్రామాల్లో నడిచి చూసారు. శరభవరం వరకూ రహదారి నిర్మాణ ప్రాంతాల్లో పోయే పొలాలు, ఇళ్ళను పరిశీలించారు. రాజవొమ్మంగి తహసీల్దార్ కార్యాలయం, జి.సి.సి కార్యాలయాల్లో అన్ని గదులను చూసారు. నాలుగు మండలాల్లో 34 గ్రామాల్లో 164 ఎకరాల ప్రవేటు భూమి, 350 ఎకరాల ప్రభుత్వ భూమి, 7కి.మీ ఆటవీప్రాంతం, 2,700 చెట్లు రోడ్డు నిర్మాణంలో తొలగించాల్సి ఉందన్నారు. హైవే ఏ ఈ చక్రవర్తి



మాట్లాడుతూ 74 కి.మీ రోడ్ నిర్మాణంతో బాటు నష్టపరిహారం కలిపి రూ. 568.12 కోట్లు వ్యయంగా ఎస్టిమేట్ వేయగా, టెండర్ ప్రక్రియ చివరిదశలో ఉన్నదని అన్నారు. సర్వే, , ఎస్టిమేట్, భూసేకరణ(3డి), నష్ట అంచనాతో (3జి) ప్రక్రియ జరగాలని తెలిపారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ వై.వి.సుబ్రమణ్యాచారి, డిప్యూటీ సర్వేఇన్ స్పెక్టర్ దేవేంద్రుడు, డిప్యూటీ తహసీల్దార్ అల్లి సత్యనారాయణ, విఆర్వోలు నాగేశ్వరరావు, నానాజీ, ద్రాక్షాయనీరావు, సర్వేయర్లు అప్పన్నరెడ్డి, అప్పన్నబాబు, రాంబాబు, దుర్గాదేవి, శివ పాల్గొన్నారు..

## లాగరాయి పి.హెచ్.సికి నూతనంగా ఇద్దరు వైద్యులు



రాజవొమ్మంగి, అక్టోబర్ 19, ప్రభాతవార్త : రాజవొమ్మంగి మండలం లాగరాయి పి.హెచ్.సి కి ఇద్దరు నూతన వైద్యులు విధుల్లోకి చేరారు. వీరిలో కె.ఉష్శశ్రీ, వై. రవీంద్ర లు విధులను నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకూ పనిచేసిన డా,,యామిని ప్రియదర్శిని తిరిగి జడ్డంగి పి.హెచ్.సి లో విధులను నిర్వహిస్తున్నారు. మూడు పి.హెచ్.సి ల్లో ఆరుగురు వైద్యులు ఉన్నారు.

## ధరల పెరుగుదలపై సమర శంఖం పూరించిన నవీన్

గండేపల్లి అక్టోబర్ 19 (ప్రభాతవార్త): ధరల పెరుగుదలపై సమర శంఖం పూరించిన తెలుగుదేశం పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ ఐదో రోజు పాదయాత్ర ఉప్పలపాడు, బొర్రంపాలెం, తాళ్లూరులో ప్రజా సమస్యలు తెలుసుకుంటూ మీకు నేనున్నాననే భరోసా ఇస్తూ ముందుకు సాగుతున్నారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ మూడున్నర సంవత్సరాలుగా పరిపాలిస్తున్న ఈ జగన్మోహన్ రెడ్డి ప్రజలపై పెను భారంగా అన్ని ధరలు పెంచారని రైతుల బోర్లకు మీటర్లు బిగించి వారి మెడకు ఉరితాళ్ళు బిగించే ఉద్దేశంతో ఈ ప్రభుత్వం ఉందని ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారి మళ్లించారని బీసీలకు ఆదరణ పథకం ఎత్తివేసారని,గ్రామపంచాయతీ నిధులు దారి మళ్ళించారని, ప్రభుత్వం ఎక్కడైనా ఒక రోడ్డైనా వేశారా అని ఆయన తీవ్రంగా విమర్శించారు. రాబోవు రోజుల్లో తెలుగుదేశం పార్టీకి మద్దతిచ్చి తిరుగులేని మెజార్టీతో జ్యోతుల నెహ్రూ గారి గెలిపించడానికి నియోజకవర్గం ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోతుల మోహన్ రావు, అడబాల భాస్కర్ రావు, యర్రం శెట్టి బాబ్జి, పాలచర్ల సత్యనారాయణ, దాపర్తి సీతారామయ్య, శీలమంతులవీరబాబు, చావ సత్యనారాయణ, ఉప్పలపాడు, బొర్రంపాలెం, తాళ్లూరు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# వైకాపా ప్రభుత్వం నాణ్యమైన విద్యకు ప్రాధాన్యం ఇస్తుంది

# ఎంపీపీ సుమంగళి



పోడూరు, అక్టోబర్–19, ప్రభాతవార్త: వైకాపా ప్రభుత్వం నాణ్యమైన విద్యకు ప్రాధాన్యం ఇస్తుందని పోడూరు ఎంపీపీ సబ్బితి సుమంగళి పేర్కొన్నారు. బుధవారం 3,4,5తరగతులలో సాధించాల్సిన సామర్థ్యాలలో వెనుకడిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ద్వారా వారి నైపుణ్యాలను అభివృద్ధి పరుచుటకు ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యా యులకు పోడూరు కల్నల్ డి యస్ రాజు ఉన్నత పాఠశాల యందు నిర్వహిస్తున్న టరల్ శిక్షణా కార్యక్రమం మొదటి విడత శిక్షణా శిబిరాన్ని బుధవారం యం.పి.పి సబ్బితి సుమంగళి, వైస్ ఎంపీపీ ఇందుకూరి సీతారామరాజు, సర్పంచ్ చెట్టేబత్తుల సువర్ణ రాజు, సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా యం.పి.పి. మాట్లాడుతూ ప్రభుత్వం విద్యాభివృద్ధికై పలుకార్య క్రమాలను, పథకాలను అమలు చేస్తుందని,వాటిని సఫలపరి చేవారు ఉపాధ్యాయు లేనని, టరల్ శిక్షణా పొందిన ఉపాధ్యాయు లందరూ పాఠశాలలకు వెళ్ళిన తరువాత మరింత ఉత్సా హంగా మేలుకరమైన బోధన చేసి, విద్యార్థులలో మంచి మార్పుతీసుకువచ్చి, ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలని అన్నారు. వైస్ ఎంపీపీ సీతారామరాజు, సర్పంచ్ శెట్టిబత్తుల సువర్ణ రాజు మాట్లాడుతూ భావి భారత పౌరులుగా రూపొందించు టలో ఉపాధ్యాయుల పాత్ర ప్రముఖ మైనదని ఉపా ధ్యాయ వృత్తి గౌరవాన్ని కాపాడాలని అన్నారు. కల్నల్ డి యస్ రాజు ఉన్నత పాఠశాల యందు నిర్వహిస్తున్న విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం గురించి పరిశీలించి విద్యార్థులను అడిగి తెలుసు కోన్నారు. తదనంతరం మండల విద్యుత్ కేంద్రం వద్ద 33/11 కేవీ సబ్ స్టేషన్ నందు లోఓల్టేజీ గురించి ఏఇని, ఏడిని వివరాలు తెలుసుకోని లోఓల్టేజీ లేకుండా చేయమన్నారు.తదనంతరం పోడూరు గ్రామం ఉన్న పశువుల హాస్పిటల్ లోపల వర్షపు నీరు కురుస్తుండడంతో పశు వైద్యశాలను సందర్శించి త్వరలోనే తాత్కాలికంగా మరమ్మతులు చేయిస్తామని, బాత్రూం కూడా ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కోర్స్ డైరెక్టర్ ఎంఈ ఒ ఏ.యస్.కే.వి.ప్రేమజ్యోతి, హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు ఇంటి.జనార్ధన రాజు, సబ్బే సాగర్, రిసోర్స్ పర్సన్లు అన్నపూర్ణేశ్వరరావు, వై.వి.చల్లారావు, ఏ.కే.బసవలింగం, కాటం భారతి మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జన సైనికులు సంఘ విద్రోహ శక్తులు...

### భీమవరం ప్రజలు పవన్ కళ్యాణ్ ను తరిమికొట్టారు.. అభివృద్ధి అంటే తమ ప్రభుత్వానిదే.. శ్రీరామపురంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



భీమవరం అక్టోబర్ (ప్రభాతవార్త ) : రాష్ట్రంలో జనసైనికులు సంఘ విద్రోహ శక్తులుగా తయారయ్యారని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మండిపడ్డారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ భీమవరం మండలం శ్రీరాంపురం గ్రామపంచాయతీ పరిధిలోని శివన్నారాయణ పురం గ్రామంలో ఇంటింటికి తిరిగి గత మూడు సంవత్సరాలుగా ప్రభుత్వం ద్వారా ప్రజలకు జరిగిన లబ్ధిని వివరించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమం పేరుతో రాష్ట్ర ప్రజలకు ఒక లక్ష 35 వేల కోట్ల నిధులను ప్రజలకు అందించారని తెలిపారు. గతలో ఏ ప్రభుత్వం కూడా ఇంత పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలను ప్రజలకు అందించలేదని గుర్తు చేశారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజలకు మేలు చేయడంలో ఒక అడుగు ముందుకు వేస్తే ఆయన కుమారుడు, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాలుగడుగులు ముందుకు వేసి ప్రజలకు మేలు జరిగే విధంగా పనిచేస్తున్నారని అన్నారు. అయితే రాష్ట్ర ప్రజలకు మేలు జరగకుండా చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు కుట్రలు చేస్తూ రాష్ట్రంలో విధ్వంసం సృష్టించే విధంగా ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ముఖ్యంగా జన సైనికులు రాష్ట్రంలో భయానిక వాతావరణాన్ని కల్పించే విధంగా వ్యవహరిస్తున్నారని, వారు సమాజంలో దాడులకు పాల్పడితే వారిని అరెస్టు చేయకుండా సన్మానిస్తారా అని ప్రశ్నించారు. చట్టం అందరికీ ఒకటేనని పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ పుట్టినరోజున జనసైనికులు గుంటూరు లో డీమార్ట్ ను దోచేసారని ,విశాఖపట్నంలో థియేటర్ ను ధ్వంసం చేశారని, ఇటీవల విశాఖపట్నంలో ఎయిర్పోర్ట్ వద్ద మంత్రుల కార్లపై దాడులు చేశారని ఇటువంటి జనసైనికులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవడం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ల కు ఇష్టం లేదని వ్యాఖ్యానించారు. 2019 ఎన్నికల్లో భీమవరం నుండి పవన్ కళ్యాణ్ పోటీ చేస్తే ఇక్కడి ప్రజల తరిమికొట్టారని, ఇక జిల్లాకు చెందిన, నియోజకవర్గానికి చెందిన కొంతమంది జనసేన నాయకులు ప్రెస్ మీట్ లు పెట్టి ప్రభుత్వంపై ,తనపై అవ్వకులు చవ్వకులు పేలడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శమని అన్నారు. తాను ఏమిటో ప్రజలకు తెలుసునని అన్నారు. ముందుగా వెంప గ్రామంలో రూ 62 లక్షల 51 వేల నిధులతో నిర్మించనున్న పాఠశాలకు, అనంతరం శివన్నారాయణ పురం గ్రామంలో రూ 12 లక్షల 99 వేల నిధులతో నిర్మాణం చేసే పాఠశాల భవనంకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహారాజు, జడ్పిటిసి కాండ్రేగుల నరసింహారావు, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమా ని ఏడుకొండలు, పంచాయతీరాజ్ డిఇ స్వామి నాయుడు, ఆర్డబ్ల్యూఎస్ డి ఈ ధనానంద్, తాసిల్దార్ వై రవికుమార్, ఇంచార్జ్ ఎంపీడీవో రామచంద్ర ప్రభు, శ్రీరాంపురం గ్రామ సర్పంచ్ కలిదిండి సుజాత ఫణి రాజు, వెంప గ్రామ సర్పంచ్ ఇంజేటి రాజేశ్వరి, వెంప సొసైటీ అధ్యక్షులు కలిదిండి మురళీకృష్ణ రాజు, ఎంపీటీసీ లు చిలకపాటి కుమారి, పెనుమత్స సాయి లక్ష్మి కలిదిండి చంద్ర రాజు, దాట్ల శ్రీనివాస్ రాజు, అప్పలరాజు, త్రిమూర్తులు, సర్పంచులు కోళ్ల బాలకృష్ణ , ఆరేటి వీరస్వామి నాయుడు ,చిల్లే వెంకటేష్, కొట్టి కుటుంబరావు, చిన్నమిల్లి నాగన్న, సానబోయిన బాపూజీ తదితరులు పాల్గొన్నారు.

# నవభారత్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి




జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త : నవభారత్ ఫ్యాక్టరీ పరిధిలోని రైతుల నుంచి పామాయిల్ గెలలు సేకరి ంచుకుండా మొండిగా వ్యవహరిస్తున్న ఫ్యాక్టరీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, నవభారత్ ఫ్యాక్టరీ పరిధి ఆయిల్ పామ్ రైతుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆచంట సూర్యనారాయణ, నాయకులు వామిశెట్టి హరిబాబు డిమాండ్ చేశారు. బుధవారం జంగారెడ్డిగూడెం నవభారత్ ఫ్యాక్టరీ ఎదుట రైతులు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల నుంచి గెలలు సేకరించాలంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. కె.శ్రీనివాస్, ఆచంట సూర్యనారాయణ, హరి బాబులు మాట్లాడుతూ ప్రతీ నెలా మొదటి వారంలో ధర ప్రకటించి అమలు చేయాలని కోరారు. ఆయిల్ పామ్ రైతుల సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విన్నమనేని మురళీ, తుమ్మూరి శ్రీనివాసరెడ్డి, బిక్కిన వెంకటేశ్వరరావు, కరాటం రెడ్డినాయుడు, ఉప్పల వెంకట సత్యనారాయణ, కాకర్ల రాము, అనపర్తి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సులతో ప్రయాణీకుల ఇక్కట్లు

జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం ఆర్టీసీ డిపో నుంచి ప్రయాణం చేస్తున్న ప్రయాణీకులు ప్రతీ రోజూ అనేక ఇబ్బందులు పడుతున్నారు. డిపో నుంచి చింతలపూడి, భీమవరం, ఏలూరు, తాడేపల్లిగూడెం, రాజమహేంద్రవరం తదితర ప్రాంతాలకు బస్సులు రాకపోకలు సాగిస్తుంటాయి. ఏదోక కారణంతో బస్సులు మార్గమధ్యలో ఆగిపోవడంతో ప్రయాణీకులు ఆ బస్సు బాగయ్యే వరకు వేచి ఉండవలసి వస్తుంది. లేదంటే డిపో నుంచి మరో బస్సు వచ్చే వరకు వేయి ఉండవలసి వస్తోందని ప్రయాణీకులు వాపోతున్నారు. మంగళవారం సాయంత్రం ఆర్టీసీ డిపో కార్యాలయంలో జరిగిన ఒక సమావేశంలో ఆర్డీవో డాక్టర్ ఎం.ఝాన్సీరాణి డిపో ఎస్టీఏఐను బస్సుల కండీషన్ గురించి ప్రశ్నించారు. ఇప్పటికైనా ఆర్టీసీ ఉన్నతాధికారులు బస్సులను కండీషన్లో ఉంచే విధంగా చర్యలు చేపట్టాలని ప్రయాణీకులు కోరుతున్నారు. ఏనాటి నుంచో ఉన్న పాత బస్సులు స్థానే కొత్త బస్సులను జంగారెడ్డిగూడెం డిపోనకు కేటాయించాలని కోరుతున్నారు.



# పశ్చిమగోదావరి,ఏలూరు వార్త



# దీపావళి కి ముందస్తు జాగ్రత్తలు చేపట్టండి : ఎస్పీ శర్మ

### - రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోండి




ప్రభాతవార్త–ఏలూరు : రానున్న దీపావళి పండుగ సందర్భంగా ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఉండే విధంగా ముందుస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ ఎం.రాహుల్ దేవ్ శర్మ అధికారులను సూచించారు. ఖ్లాగే జిల్లాలోని జాతీయ రహదారి పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్ లలో రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బుధవారం ఏలూరు లోని డి పి ఓ కార్యాలయంలో ఏఎస్పీ కె.చక్రవర్తి తో కలిసి నేర సమీక్షా సమావేసాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ దీపావళి పండుగను పురస్కరించుకుని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలలో ఉన్న అధికారులు మందుగుండు సామాన్లు విక్రయించే దుకాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి అగ్ని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. రుణ యాప్ వలన కలిగే అనర్థాలను గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. నేర నియంత్రణకు కొరకు అధికారులు అందరూ ప్రేత్యేక దృష్టి సారించాలని సూచించారు. కేసులు దర్యాప్తు వేగవంతం చేయాలని పోలీసు అధికారులను సూచించారు. దర్యాప్తులో ఉన్న ప్రతి కేసు యొక్క పూర్వాపరాలును సీ.సీ.టీ.ఎన్.యస్ అప్లికేషన్ లో నమోదు చేయాలన్నారు. స్పందన పిటిష్లను, రోడ్డు ప్రమాదాలు, మిస్సింగ్ కేసులు, గ్రేవ్ కేసులు, మహిళలపై జరుగుతున్న నేరాలపై పెండింగ్లో వున్న కేసుల గురించి అరా తీసి, కేసులు త్వరితగతిన పరిష్కరించే మార్గాలపై దిశా నిర్దేశాలు చేశారు. స్పందన కార్యక్రమంలో వచ్చే పిర్యాదులు తోపాటు ఇతర అంశాలుపై వచ్చిన అర్జీలును సమగ్రమైన విచారణ జరిపి పెండింగ్ లో ఉన్న పిటిషన్లు పరిష్కరించాలని సూచించారు. జాతీయ,రహదారిలపై జరుగుతున్న ప్రమాదల నియంత్రించడానికి రోడ్డు భద్రత నియమాలు ఉల్లంఘించిన వారిపై మోటర్ వాహన చట్టం క్రింద జరిమానా విధిస్తూ ప్రమాదాలు తగ్గించాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా విజిబుల్ పోలీసింగ్ నిర్వహించి, వాహన తనిఖీలు చేపట్టి తరుచుగా ప్రమాద స్థలాలను గుర్తించి ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. హెల్మెట్, లైసెన్స్ లేని వారిని గుర్తించి హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అవగాహన కల్పించాలని సూచించారు. మిస్సింగ్, గుర్తు తెలియని వ్యక్తులు మరణాలు వంటి కేసులపై నిశితమైన ఆధారాలు తో కేసులను త్వరితగతిన చేదించాలన్నారు. మైనర్ బాలికలు, మహిళలుపై జరిగిన నేరాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అటువంటి కేసులలో ముద్దాయిలును అరెస్ట్ చేసి అన్నీ కోణాల్లో దర్యాప్తు చేసి ఆధారాలు సేకరించి సమగ్రమైన దర్యాప్తుతో కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలని అధికారులను ఎస్పీ ఆదేశించారు. మద్యం, ఇసుక, గంజాయి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిషేధించిన పొగాకు ఉత్పత్తులు ఖైనీ, గుట్కా అక్రమ రవాణా పై పటిష్టమైన నిఘాను ఏర్పాటు చేసి చెక్పోస్టుల వద్ద మరియు అధికారులు ఆకస్మిక వాహన తనిఖీలు నిర్వహించి అక్రమ రవాణాను అరికట్టాలని ఆదేశించారు. పాత నేరస్తుల యొక్క కదలికల పై గట్టి నిఘా ఉంచాలని.ప్రాపర్టీ నేరాలు నియంత్రణకు చేపడుతున్న చర్యలు ముమ్మరం చేయాలని, గస్తీలు పేంచి అనుమానం కలిగినా కొత్త వ్యక్తులు, పాత నేరస్తులు గురించి అరా తీసి నేరా నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పోక్సో, ఎస్సీ%ఢ%ఎస్టీ వంటి కేసులు నమోదు అయిన గ్రామాలలో సంబంధిత దర్యాప్తు అధికారులు ఇన్స్పెక్టర్, సబ్ ఇన్స్పెక్టర్ లతో సందర్శంచి ప్రస్తుత పరిస్థితిలుపై ఆరా చేయాలని సూచించారు. సైబర్ కేసులలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి ఆయా కేసులు త్వరితగతిన దర్యాప్తు ను పూర్తి చేయాలని సూచించారు. సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. గ్రేవ్ కేసులలో నిశితమైన ఆధారాలు సేకరించి దర్యాప్తు చేయాలని అధికారులను ఆదేశించారు. నాన్ బెయిలబుల్ వారెంట్ అమలు చేయాలని నిందితులను కోర్టులో హాజరుపరచాలన్నారు. ఈ సమావేశంలో ఏలూరు ఇంఛార్జి డిఎస్పీ జి వి యస్ పైడేశ్వరరావు, జంగారెడ్డి గూడెం ఇంఛార్జి డిఎస్పీ కె వి సత్యనారాయణ, పోలవరం డిఎస్పీ లత కుమారి, నూజివీడు డిఎస్పీ బి.శ్రీనివాసులు, ఎస్సీ ఎస్టీ డిఎస్పీ ఉమామహేశ్వర రావు, ఎస్.బి ఇన్స్పెక్టర్ వి రవి కుమార్, డి.సి.అర్.బి ఇన్స్పెక్టర్ ఎం సుబ్బారావు, జిల్లా ప్రధాన కార్యాలయం ఏ. ఒ చీపురుపల్లి గోపినాథ్, జిల్లా న్యాయ సలహాదారులు కె గోపాల కృష్ణ, ఐ.టి కోర్ ఇంఛార్జి నరేంద్ర, సిఐలు, ఎస్.ఐలు,తదితరులు పాల్గొన్నారు.

# పచ్చికబయళ్ళు తలపిస్తున్న బొండాడ మురుగు కాలువ ...

### మేటలు వేసిన తూడు, పువ్వు ,గుర్రపుడెక్క... ముందుకు పారుదల కానీ మురుగు ....

### ఆందోళనలో రైతులు, ఆక్వా రైతులు ... పట్టించుకోని అధికారులు .





ఉండి, అక్టోబర్ .19. ప్రభాతవార్త : బొండాడ మురుగుకాలువ లో తోడు ,పువ్వు ,గుర్రపుడెక్క మేటలు వేసి పచ్చిక బయ ళ్ళు మాదిరిగా దర్శనమిస్తుంది .ఎక్కడికక్కడ తూడు, పువ్వు ,గుర్రపుడెక్క , మేటలు వేయటంతో మురుగు ముందుకు పారుదల కావటంలేదు ..దీంతో మేజర్ డ్రైన్ పరిధిలో ఉన్న మురుగు కాల్వల నీ గట్టు లా అంచులను తాకుతూదర్శనమిస్తున్నాయి.దీంతో రైతులు, ఆక్వా రైతుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి .వరి చేలు అన్ని ముంపునకు గురవుతాయి ఏమోనని ఆవేదన ఆందోళన చెందుతున్నారు .డ్రైన్లు మేటలు వేసిన తూటు, పువ్వు , గుర్రపుడెక్క తొలగింపునకు అధికారులు గాని, ప్రజా ప్రతినిధులు గాని పట్టించుకోకపోవడంతో,రైతులు ,ఆక్వా రైతులు తలలు పట్టుకుంటున్నారు .రైతు ప్రభుత్వాలు ,రైతుల మేలు కోరుకునే ప్రజాప్రతినిధులు అంటూ ప్రచార ఆర్భాటాలు చేసుకునే ప్రభుత్వాలు, ప్రజా ప్రతినిధులు మురుగు కాల్వ వైపు కన్నెత్తి చూడకపోవడంతో రైతులు ఆక్వా రైతులు ఆందోళన చెందుతున్నారు .పేరుకే అధికారులు ప్రజా ప్రతినిధులు తప్ప రైతు గోడు పట్టించుకునే నాథుడే లేదని వాపోతున్నారు .వేలాది ఎకరాల వరి , ఆక్వా సాగు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని డ్రైన్ ఆయకట్టు రైతులు ఆవేదన ఆందోళన చెందుతున్నారు .ముంపునకు గురయ్యే రైతు, ఆక్వా రైతు సర్వనాశనం అయితే గాని బొండాడ డ్రైను లో మేటలు వేసిన తూడు, గుర్రపుడెక్క, పువ్వు ,తొలగించారా అని రైతులు ఆక్వా రైతులు ప్రశ్నిస్తున్నారు . మండల పరిధిలోని బొండాడ డ్రై ను ఆయకట్టు పరిధిలోని వేలాది ఎకరాల లో వరి, ఆక్వా సాగు అవుతుంది .డ్రైన్ పరిధిలో వేలాది మంది రైతులు వరి సాగు చేస్తున్నారు .గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు డ్రై ను పొంగిపొర్లుతుంది .గట్ల అంచులు బరాబర్ తాగుతూ నీరు ప్రవహిస్తుంది .ఇదే సమయంలో డ్రైన్లులో తూ డు, పువ్వు, గుర్రపుడెక్క మేటలు వేసి నీటి ప్రవాహానికి తీవ్ర ఆటంకం కలిగిస్తుంది .మురుగు నీరు పారుదల కాకపోవడంతో రైతులు ఆక్వా రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు .వరి రైతులు తమ మరి చేలు ముంపునకు గురవుతాయి ఏమని భయాందోళనకు గురి అవుతున్నారు .ఇప్పటికే వేలాది రూపాయల పెట్టుబడులు పెట్టామని కలవరపడుతున్నారు .వరి చేలు ముంపునకు గురై తే తీవ్రంగా నష్టపోతమనీ ఆందోళన చెందుతున్నారు .పంట నష్టపోతే కోలుకునే పరిస్థితి ఉండదని వాపోతున్నారు .మండలంలోని 19 గ్రామాలతోపాటు మరెన్నో గ్రామాల రైతులకు ఈ బొండాడ డ్రైన్ ఆధారం .ఇంతటి ప్రాధాన్యత గల బొండాడ డ్రైన్లు మేటలు వేసిన తుడు,పువ్వు గుర్రపుడెక్క, తొలగింపునకుఅధికారులు, ప్రజా ప్రతినిధులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం తగదని రైతులు వాపోతున్నారు .ఇప్పటికైనా డ్రైనేజీ అధికారులు, ప్రజాప్రతినిధులు, వ్యవసాయ రెవెన్యూ అధికారులు స్పందించి వెంటనే మేటలు వేసిన తూడు, పువ్వు, గుర్రపుడెక్క తొలగించాలని ఆయకట్టు రైతులు కోరుకుంటున్నారు .లేనిపక్షంలో ఆయా కార్యాలయాల వద్ద రైతు సంఘాలతో కలిసి నిరసన, ధర్నాలు చేపడతామని హెచ్చరించారు .

# గ్రామీణప్రగతికి సహకరించాలి



భీమవరం , అక్టోబర్ 19(ప్రభాతవారత ): విద్యావంతులు యువత మేధావులు ప్రతి ఒక్కరు గ్రామీణ ప్రగతికి కొంతైనా సేవలు అందిస్తే ప్రతి గ్రామం ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చెందుతాయని భీమవరం ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాల సివిల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్, కేంద్ర ప్రభుత్వ ఉన్నత భారత్ అభియాన్ పెద అమీరం కోఆర్డినేటర్ డాక్టర్ జి గణేష్ అన్నారు. భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం, కళాశాల ఉన్నత భారత్ అభియాన్ ఆధ్వర్యంలో బుధవారం కాళ్ల మండలం పెద్ద అమీరం గ్రామంలో క్లీన్ ఛాలెంజ్ ప్రోగ్రాం నిర్వహించారు. గ్రామంలోని పలు వీధుల గుండా తిరుగుతూ ప్లాస్టిక్ వ్యర్ధాలను, చెత్త సేకరించి వాటిని తీసుకువెళ్లి డంపింగ్ యార్డ్ లో వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ గణేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని అందుకే భారత ప్రధాని నరేంద్ర మోడీ ఇంజనీరింగ్ కళాశాలలో ఆధ్వర్యంలో ఉన్నత భారత్ అభియాన్ ఏర్పాటు చేశారని ఆయన పేర్కొన్నారు. తమ కళాశాల పరిధిలో ఐదు దత్తత గ్రామాల్లో విద్యార్థులు స్వచ్ఛంద సంస్థలతో కలిసి పలు సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నట్లయితే వివరించారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ జవ్వాది కిషోర్, పంచాయతీ కార్యదర్శి పి కనకారావు, ఎన్ఎస్ఎస్ ఇంచార్జ్ డాక్టర్ ఆర్ కృష్ణ చైతన్య, ఎన్ఎస్ఎస్ సహాయ కోఆర్డినేటర్ మాధవరావు, సంతోష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# టి. ఎన్. టి. యు. సి .నర్సాపురం పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శిగా బాబురావు నియామకం



ఉండి,. అక్టోబర్ 19.ప్రభాతవార్త : టి. ఎన్. టి. యు. సి.నరసాపురం పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శిగా ఉండి మండలం ఎన్ . ఆర్. పి. అగ్రహారం గ్రామానికి చెందిన జి. బాబు రావు నియమితులయ్యారు .ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు .నియామక పత్రాలను స్థానిక ఎమ్మెల్యే మంతెన రామరాజు చేతుల మీదుగా అందుకున్నారు .తను కార్యదర్శిగా నియమించిన రామరాజుకు కృతజ్ఞతలు తెలిపారు .ఈ సందర్భంగా బాబు రావు మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి ,,నారా లోకేష్ యువజన పౌండేషన్ విస్తరణకు సాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు .తనను అందరూ ఆదరించాలని విజ్ఞప్తి చేశారు .రామరాజు ను కలిసిన వారిలో పలువురు టిడిపి శ్రేణులు పాల్గొన్నారు .

# సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు చక్కని సేవలందించాలి



పెనుమంట్ర, అక్టోబరు-19, ప్రభాతవార్త: సచివాలయాలు ,రైతు బరోసా కేంద్రాలు సిబ్బంది ప్రజలకు , రైతులకు మంచి సేవలు అందించి మంచి పేరు తీసుకురావాలని జిల్లా జాయింటు కలెక్టరు జె వి మురళి అన్నారు.బుధవారం పెనుమంట్ర మండలం పెనుమంట్ర -1 సచివాలయం , రైతు బరోసా కేంద్రం , ఈ- కేవైసీ , ఈ క్రాప్ నమోదు పై జిల్లా జాయింటు కలెక్టరు జె వి మురళి ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు మురళి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సేవలను నిరుపేదల ఇంటివద్దకు తీసుకువెళ్లేందుకు గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసిందని, రాష్ట్ర ప్రభుత్వ ఆశయాన్ని నెరవేర్చే దిశగా సిబ్బంది సమన్వయంతో పని చేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ది పొందిన లబ్ధిదారుల జాబితాలను పథకాల వారీగా నోటీసు బోర్డులో ఉంచాలని అన్నారు. అదేవిధంగా అనర్హుల జాబితాలను కూడా నోటీసు బోర్డులో ఉంచాలన్నారు. ప్రతీ రోజు సచివాలయం పరిధిలో స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలపై వినతి పత్రాలను స్వీకరించాలని అన్నారు సమస్యలన్నింటినీ అదేరోజు సంబంధిత శాఖల అధికారులను పరిష్కారం నిమిత్తం పంపించాలన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని అందించాలన్నారు. ఎక్కడ ఏ సమస్య వచ్చినా పరిష్కరించే స్థాయిలో ఉండాలని, ఏ చిన్న పిర్యాదు లేకుండా చక్కగా విధులు నిర్వర్తించాలని ఆయన అన్నారు. సచివాలయం బయట డిస్ ప్లే చేసిన సంక్షేమ పథకాలు, లబ్ధిదారుల జాబితాలని పరిశీలించి, అధికారులకు జిల్లా జాయింట్ కలెక్టరు జె వి మురళి పలు సూచనలు జారీ చేశారు. ఈ-పంట నమోదులో పొరపాట్లకు తావు లేనివిధంగా మరొకసారి సరిచూసుకోవాలని సంబంధిత అధికారులకు జిల్లా జాయింటు కలెక్టరు జె వి మురళి సూచించారు. ఈ-పంట నమోదులో వన్ పర్సెంట్ వెరిఫికేషన్ పరిశీలించారు. ఈ-పంట నమోదులో వరి పంట మాత్రమే నమోదు అయ్యిందా లేదా పరిశీలించాలన్నారు. ఈకేవైసీ ఎందుకు నమోదు చేసుకోవాలో రైతులలో అవగాహన పెంచాలన్నారు. రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాలు సద్వినియోగం చేసుకోవాలంటే ఈకేవైసీ తప్పనిసరి అన్నారు. రైతు భరోసా, పిఎం కిసాన్, ఇన్పుట్ సబ్సిడీ, పంటల బీమా తదితర ప్రయోజనాలను ఈకేవైసీ చేయించుకోవాలని రైతులకు అవగాహన తో మంచి సేవలు అందించాలని జిల్లా జాయింటు కలెక్టరు జె వి మురళి అధికారులకు ఆదేశించారు. జిల్లా జాయింటు వెంట తహాశీల్దారు డి. అశోక్ వర్మ, యం పి డి వో వి. పూర్ణ బాబ్జి, ఏ ఈ వో సత్యనారాయణ,సచివాలయం, ఆర్ బి కె సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ అధికారులతో పట్టణ అభివృద్ధి పనులపై సమీక్షిస్తున్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



భీమవరం(ప్రభాతవార్త ) : వేగవంతంగా భీమవరం పట్టణాన్ని అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు బుధవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ అధికారులతో సుమారుగా రెండు గంటల కు పైగానే పట్టణ అభివృద్ధి పై సమీక్షించి సుమారుగా రూ 15 కోట్లతో పట్నంలో మరిన్ని అభివృద్ధి పనులు చేయడానికి నిర్ణయించారు. సమీక్ష అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి విషయంలో ఎక్కడా కూడా రాజీపడటం లేదని పేర్కొన్నారు. ఇప్పటికే పట్టణంలోని 39 వార్డుల లో అభివృద్ధి పనులు పెద్ద ఎత్తున జరుగుతున్నాయన్నారు. తాజాగా 15 వ ఆర్థిక సంఘం నిధుల తో మరిన్ని అభివృద్ధి పనులను చేపట్టబోతున్నామని తెలిపారు. గరగపర్రు రోడ్లో డ్రైన్ నిర్మాణం, వన్ టౌన్ లో బర్రెల గ్రౌండ్ అభివృద్ధి, మెంటే వారి తోట లో 30 అడుగుల రోడ్డు, కబేల రోడ్డుకు సీసీ రోడ్డు, డ్రైన్ , గునిపుడిలోని బ్రాహ్మణ వీధి అభివృద్ధి, తాలూకా ఆఫీస్ నుండి మండల పరిషత్ కార్యాలయం రోడ్డు, శ్రీనివాస సెంటర్ రోడ్డు ,ఎల్ఐసి కాలనీ, ప్రకాష్ నగర్, గరగపర్రు రోడ్డులో రైల్వే స్టేషన్ రెండవ టికెట్ కౌంటర్ వరకు రోడ్డు, ఉండి రోడ్ లోని ఆరేటి నగర్, ప్రకాశం చౌక్ సెంటర్ కు ఆనుకుని ఉన్న ముస్లిం వీధి అభివృద్ధి, అదే మాదిరిగా పట్టణంలోని మిగిలిన ప్రాంతాలను కూడా అభివృద్ధి పనులను వేగవంతంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. అంతేకాకుండా వలంటీర్ల ద్వారా సచివాలయ సెక్రటరీ లు వార్డుల వారీగా, సబ్ ఏరియా లు వారీగా ఇంకా ఎక్కడైనా అభివృద్ధి పనులు జరగాల్సి ఉంటే ఆ నివేదికలను వెంటనే తీసుకుని తనకు అందించాలని మున్సిపల్ అధికారులను ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఆదేశించారు. అమృత పథకంలో రెండో పట్టణం దుర్గాపురంలో నిర్మించిన రిజర్వాయర్ త్వరలోనే ప్రజా వినియోగంలోకి రానుందని పేర్కొన్నారు. త్రీ టౌన్ లో నిర్మిస్తున్న రిజర్వాయర్ పనులు కూడా వేగవంతంగా జరుగుతున్నాయని అన్నారు. టి డ్కో గృహాల వద్ద ప్రజల అవసరాలకు నిర్మిస్తున్న వాడకపు నీటిని శుద్ధి చేసే ఎస్ టి పి ప్లాంట్ నిర్మాణ పనులు ఏడాది చివరి నాటికి పూర్తవుతాయని అన్నారు. ఈ సమీక్షలో మున్సిపల్ కమిషనర్ ఎస్ శివరామకృష్ణ, ఎం ఈ త్రినాధరావు, డి రాజారావు లు పాల్గొన్నారు.

# గోపాలపురాన్ని వీడని వర్షాలు, కుదేలవుతున్నరైతాంగం



గోపాలపురం అక్టోబర్ 19, ప్రభాతవార్త: మెట్టప్రాంతమైన గోపాలపురం మండలాన్ని ఈ ఏడాది ఇంకా వర్షాలు వదిలిపెట్టడం లేదు. గతకొన్ని రోజులుగా వరుసగా ఎడతెరుపు లేకుండా వర్షాలు కురుస్తూనే వున్నాయి. దింతో జలజీవనం అతలాకుతలం అవుతుంది. తరచూ అల్పపీడనాలకు రుతుపవనాలు తొడవడంతో గోరు చుట్టుమీద రోకలి పోటు అన్నట్టుగా వర్షాలు రాతంగాన్ని కుదుపేస్తున్నాయి. మండలంలో వాణిజ్య పంటైన పొగాకును ప్రధానంగా పండిస్తుంటారు. అక్టోబరు నెల వచ్చిందటే పొగాకు నాట్లను ముమ్మారంగా వేస్తుంటారు. అయితే ఇప్పటికింకా వర్షాల కారణంగా రైతులు దుక్కులు కూడా దున్నుకోలేని పరిస్థితులు నెలకోన్నాయి. అరకొరగా కట్టిన పోగాకు నారుమళ్ళు కూడా ఈ వర్షాలతో తెగుళ్ల దెబ్బ తగిలి రైతులు కుదేలైయ్యారు. మరో ప్రధాన పంటైన వరి పంటకు కూడా ఈ వర్షాల కారణంగా తెగుళ్ళు సోకి తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు ఆందోళన చెందుతున్నారు. యేడతెరుపు లేని వర్షాల అటు రైతులకు, మరో వైపు కూలీలకు కష్టాన్ని, నష్టాన్నే మిగిలుస్తున్నాయి. ఈ వర్షాలు వలన లోతట్టు ప్రాంతాలు పూర్తిగా నీట మునుగుతున్నాయి. చేరువులకు గండ్లు పడిచేపలు కొట్టుకుపోయి బెస్తావారికి తీవ్రనష్టాన్ని మిగుల్చుతున్నాయి.

# యనమదుర్రు డ్రైన్ పై వంతెనలకు విముక్తి..

- రూ 36 కోట్ల నిధులు మంజూరు..
- త్వరలోనే టెండర్ ప్రక్రియ
- ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



భీమవరం(ప్రభాతవార్త ) : యనమదుర్రు డ్రైన్ పై నిర్మించిన మూడు వంతెనల అప్రోచ్ రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం 36 కోట్ల నిధులను మంజూరు చేసిందని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు ఆయన బుధవారం తన కార్యాలయంలో మాట్లాడారు. వాస్తవానికి తాను ఎమ్మెల్యేగా అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే ఈ వంతెనలకు అప్రోచ్ రోడ్ల నిమిత్తం ముందుగా రూ 15 కోట్ల 50 లక్షల నిధులను మంజూరు చేయించడం జరిగిందని అన్నారు. అయితే భవిష్యత్తులో పెరుగుతున్న జనాభాను, ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో పెట్టుకుని మరోసారి డిజైన్లను మార్పించడం జరిగిందన్నారు. దీంతో ప్రభుత్వం అప్రోచ్ రోడ్ల నిర్మాణానికి సంబంధించి 36 కోట్ల నిధులను తాజాగా మంజూరు చేసిందని త్వరలోనే టెండర్ ప్రక్రియ జరుగుతుందన్నారు. ఈ వంతెనలను ప్రజా వినియోగంలోకి తీసుకురావాలని తపనపడడం జరిగిందన్నారు. నేడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ వంతెనలకు విముక్తి కల్పించారని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి భీమవరం నియోజకవర్గ ప్రజలు తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ఈ వంతెనలు ప్రజా వినియోగంలోకి వస్తే గ్రామాలు అనుసంధానం కావడంతో పాటు ట్రాఫిక్ సమస్యకు మరింత పరిష్కారం లభ్యమవుతుందని అన్నారు.

# నిడదవోలులో రైల్వే గేటు మూసివేతతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

## బస్సు ప్రయాణికులకు విజ్ఞప్తి

నిడదవోలు అక్టోబర్ 19 (ప్రభాతవార్త) : నిడదవోలులోని తాడేపల్లిగూడెం వైపు ఉన్న రైల్వే గేటు మరమ్మత్తుల కారణంగా ఈనెల 21 తేదీ ఉదయం 7.00 గంటల నుండి 30 వ తేదీ సాయంత్రం 6.00 గంటల వరకు నిడదవోలు రైల్వే గేట్ రిపేర్ నిమిత్తం మూసివేయుచున్నందున తాడేపల్లిగూడెం నుండి రాజమండ్రి తిరుగు బస్సులను తాడేపల్లిగూడెం నుండి నిడదవోలు రైల్వే గేట్ వరకు ఉదయము 5.00 గంటల నుండి రాత్రి 9:30 గంటల వరకు ప్రతి 20 నిమిషములకు తాడేపల్లిగూడెం డిపో నుండి బస్సులు నిడదవోలు డిపో వారు నిడదవోలు రైల్వే గేట్ నుండి ఉదయం 5.00 గంటల నుండి రాత్రి 9.00 గంటల వరకు ప్రతి 20 నిమిషములకు ఒక బస్సును రాజమండ్రి వరకు నడుపుతున్నట్లు నిడదవోలు డిపో మేనేజర్ రామ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రయాణికులు గమనించి ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవల ఆయన తెలిపారు.

# ఎమ్మెల్యే ఏలిజాను పరామర్శించిన వైసిపి నాయకులు.



లింగపాలెం ప్రభాత వార్త అక్టోబర్ 19......చింతలపూడి నియోజకవర్గ శాసనసభ్యులుగౌ శ్రీ ఉన్నమట్ల.ఎలీజా ని, హైదరాబాద్ లో తమ నివాసంలో పరామర్శించిన లింగపాలెం మంవై.సి.పి నాయకుల చింతలపూడి నియోజకవర్గ శాసన సభ్యులు.ఎలీజా ఇటీవల కాలంలో చిన్న సర్జరీ చేయించుకుని హైదరాబాద్ లోని తమ నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఆయనను పరామర్శించడానికి లింగపాలెం మండలం కలరాయనగూడెం పంచాయతీ సర్పంచ్, వై.సి.పి యువ నాయకులు చల్లగుళ్ళ.రవిబాబు, ధర్మాజీగూడెం సొసైటీ చైర్మన్ ఉప్పలపాటి.ప్రసాద్, వై.సి.పి నాయకులు చల్లగుళ్ళ.సూరిబాబు, వార్డు మెంబర్ మునునూరి.గంగాధర్ ఎమ్మెల్యే ఎలిజా హైదరాబాదులోని తమ నివాసంలో పరామర్శించారు

# మీటర్లు బిగిస్తే ఐక్యంగా ప్రతిఘటించాలి



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగిస్తే రైతులంతా ఐక్యంగా ప్రతిఘటించాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బుధవారం బుట్టాయగూడెంలోని ఆదివాసీ విజ్ఞాన కేంద్రం హాలులో రైతు సంఘం మండల మహాసభ చెన్ను దుర్గారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ధాన్యానికి 75 కిలోల బస్తాకు రూ.2వేలు మద్దతు ధర ఇవ్వాలని, ధాన్యానికి రూ.100లు మాత్రమే పెంచి చేతులు దులుపుకుందన్నారు. ఢిల్లీ రైతాంగం ఉద్యమ ఫలితంగా మోడీ సర్కారు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందన్నారు. విద్యుత్ సవరణ బిల్లు నుంచి వ్యవసాయాన్ని మినహాయిస్తామని చెప్పి మోసగించిందని దుయ్యబట్టారు. పొగాకు రైతులకు పంట రుణాలు మంజూరులో ఇబ్బందులు గురి చేయకుండా రుణాలు ఇవ్వాలని కోరారు. జిల్లా సహా ఉపాధ్యక్షులు కోర్స జలపాలు, జిల్లా కమిటి సభ్యులు సిరిబత్తుల సీతారామయ్య, మండల నాయకులు వెట్టి వీరయ్య, పూసం దుర్గారావు, కాటిబోయిన రాజు, చెన్ను సత్యనారాయణ, వివిధ గ్రామాల నుంచి రైతులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి శ్రీ రంగనాథరాజు చేస్తున్న కృషి అమోఘం



పోడూరు , అక్టోబర్ -18, ప్రభాతవార్త: పోడూరు మండలం పి.పోలవరం గ్రామంలో కొత్తగా సిసి రోడ్లు డ్రైనేజీలుకు పనుల నిర్మాణానికి ఎంపీటీసీ దిద్దే అఖిల శ్రీనివాస్ .మంగళవారం శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలతో పాటు గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. అందులో భాగంగా మాజీ మంత్రివర్యులు శాసనసభ్యులు శ్రీరంగనాథరాజు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు సిసి రోడ్లు డ్రైనేజీలు కమ్యూనిటీ హాళ్ళు కు నిధులు కేటాయించి వెంటనే పనులు ప్రారంభించాలని ఆదేశించారని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి రంగనాథ రాజు గారు చేస్తున్న కృషి ఎంతో అమోఘమైందని అన్నారు. గడప గడపకి తిరుగుతూ ప్రజల సమస్యలు వింటూ వెంటనే సమస్య పరిష్కరించే లాగా అధికారులను ఆదేశిస్తూ ప్రజల అవసరాలు తీరుస్తూన్నారని అన్నారు. కాబట్టి రంగనాథ రాజుకు అందరం అండగా ఉండి నియోజవర్గం మన గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలొ ఉప సర్పంచ్ అని శెట్టి రజిని శీను. వార్డ్ మెంబర్లు చుట్ట గుళ్ళ నరేష్. వై శాంతకుమారి, ఆర్ గమని లు. ఎం వెంకటేశ్వర్లు, నాగు, సెక్రటరీకె శివ శంకర్ మరియు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఎలీజాను పరామర్శించిన హెచ్‌డీఎస్ సభ్యులు



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : శస్త్ర చికిత్స అనంతరం హైదరాబాద్‌లోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజాను జంగారెడ్డిగూడెం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ (హెచ్‌డీఎస్) మెంబర్ భావనరుషి, వైసీపీ నాయకుడు కంచర్ల నవీన్‌లు పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎలీజా ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పూర్తి ఆరోగ్యంతో నియోజకవర్గానికి వచ్చి ప్రజలతో మమేకం కావాలని ఆకాంక్షించారు.

## మైనర్ల చేతికి బైకులు... ( వారి ) విన్యాసాలకు జంకుతున్న జనం

### బాధ్యతలు విస్మరిస్తున్న తల్లిదండ్రులు

అయినవిల్లి, అక్టోబర్ 19 ( ప్రభాత వార్త ) :.రోడ్లపై మైనర్లు బైక్ లు , ట్రాక్టర్లు , ఆటోలతో విన్యాసాలు చేస్తూ హల్ చల్ చేస్తున్నారు. ఇస్తాను సారంగా బండ్లను నడుపుతూ ప్రమాదాలకు బాధ్యులగా మిగులుతున్నారు. పది నుంచి 17 ఏళ్ల వయసులో ఉన్న చిన్నారులు అతి వేగంగా విన్యాసాలు చేస్తూ వాహనాలు నడుపుతూ బాటసారులకు ఇబ్బందులు పెడుతున్నారు. ఎక్కడ వచ్చి తమను ఢీ కొడతారోనని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బైకులపై పిల్లలు వస్తున్నారు అంటేనే కాసేపు పక్కకు ఆగి వెళ్లాల్సిన దుస్థితి అయినవిల్లి మండలంలో కనిపిస్తున్నాయి. మండల పరిధిలోని పలు గ్రామాల్లో మైనర్లు వాహనాలను నడపడం పట్ల పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 18 ఏళ్లు నిండిన వారే వాహనాలకు లైసెన్స్ అర్హులు. కానీ మండలంలో ఈ నిబంధనలు ఏమీ వనికిరావు అన్నట్లు పలువురు వ్యవహరిస్తున్నారు. మండల కేంద్రమైన ముక్తేశ్వరం సెంటర్లో ట్రాఫిక్ కానిస్టేబుల్ లేకపోవడం వల్ల చిన్నారులు ఆగడాలకు హద్దు అదుపు లేకుండా పోతుంది. ప్రధాన కోడలిలో వాహనాలు తనిఖీలు , జరిమానాలు వేస్తున్నప్పటికీ ఈ చిల్డ్రన్ విషయంలో ఎలాంటి చర్యలు లేకపోవడంతో వారి ప్రవర్తన మితి మీరుతున్నట్లు కనిపిస్తుంది.

**బాధ్యతను విస్మరిస్తున్న తల్లిదండ్రులు :**

చిన్నారులకు వాహనాలు ఇచ్చే ముందు ఒకటికి రెండుసార్లు ఆలోచన చేయాల్సి ఉంది. తల్లిదండ్రులు బాధ్యతను విస్మరించి వయసు డ్రైవింగ్ లైసెన్స్ లేని చిన్నారులకు ముఖ్యంగా బైకులు ఆటోలు ట్రాక్టర్లు ఇచ్చి రోడ్లపైకి పంపడం సరికాదు. ఇప్పటికైనా తల్లితండ్రులు పిల్లలకు వాహనాలు ఇవ్వకపోవడం మంచిదని పలువురు కోరుతున్నారు.

**కఠిన చర్యలు తప్పవు : ఎస్ఐ నాగేశ్వరరావు**

మోటార్ సైకిళ్ళు , ఆటోలు , ట్రాక్టర్లను చిన్నారులు రోడ్లపైకి తీసుకువస్తే చిల్డ్ డ్రైవ్ పేరుతో కేసులు నమోదు చేస్తామని అయినవిల్లి ఎస్ఐ ఎస్ నాగేశ్వరరావు తెలిపారు. అలాగే వాహన యజమాని తల్లితండ్రులపై కేసులతోపాటు జరిమానాలు విధించి వాహనాలు సీజ్ చేస్తామని అన్నారు. ప్రతిరోజు రోడ్ల పై బాలబాలికలు వాహనాలు నడిపితే సీజ్ చేయడం జరుగుతుందని , ఈ విషయాన్ని తల్లితండ్రులు , యజమానులు గమనించాలని ఆయన తెలిపారు.

## భారత్ జోడో యాత్రలో పాల్గొన్న జగ్గంపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు

జగ్గంపేట (గండేపల్లి)అక్టోబర్ 19 (ప్రభాతవార్త): కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు 3500 కిలోమీటర్ల దూరం తలపెట్టిన భారత్ జోడో యాత్రలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కర్నూలు జిల్లా క్షేత్ర గుడి నుండి తుంగభద్ర నది వరకు సాగుతున్న యాత్రలో భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ, కేంద్ర మాజీ మంత్రివర్యులు మల్లిపూడి మంగపతి పల్లంరాజు తో కలిసి జగ్గంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరోతి శివగణేష్, పిసిసి డెలిగేట్ జగ్గంపేట మండల పార్టీ అధ్యక్షులు వత్సవాయి సత్యనారాయణరాజు(బాబు), గండేపల్లి మండల పార్టీ అధ్యక్షులు డాక్టర్ నక్కా సత్యనారాయణ, జగ్గంపేట కాంగ్రెస్ బ్లాక్ వన్ అధ్యక్షులు చంద్రమౌళి వెంకటరత్నం చిన్నారి, బ్లాక్ టు అధ్యక్షులు బొల్లం బాపిరాజు, రాష్ట్ర బీసీ సెల్ కన్వీనర్ కాలపర్తి



వీర వెంకటరావు, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ కొండ శ్రీను తదితరులు పాల్గొన్నారు..

## ద్వితీయ "బ్రహ్మాసత్ర మహోత్సవం" ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్..

అంబాజీపేట, అక్టోబర్ 18, ప్రభాతవార్త : మండలంలోని ముక్కామలలో ఈనెల 28 నుండి నవంబర్ 3 వరకు జరిగే ద్వితీయ "బ్రహ్మసత్ర మహోత్సవ0" ఏర్పాట్లను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్స్ శుక్లా బుధవారం పరిశీలించారు. స్వామి వారు బస చేసే ప్రదేశాన్ని పరిశీలించి, ఇతర ఏర్పాట్లపై నిర్వాహకులతో చర్చించారు. స్వామి వారి దివ్య మండప%శీ%ను, విశ్రాంతి గదులను, అల్పాహారం చేసే ప్రాంతాలతో పాటు వాహన పార్కింగ్ స్థలాలను పరిశీలించారు. కంచికామకోటి 70వ పీఠాధిపతి అనంత శ్రీ విభూషిత జగద్గురు శంకర విజయేంద్ర సరస్వతి స్వామి వారి పర్యవేక్షణలో ఏడు రోజులపాటు జరిగే బ్రహ్మ సత్ర మహోత్సవంలో పుష్పగిరి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విద్యాశంకర భారతి స్వామి, విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ స్వరూపానందేంద్ర స్వామి శ్రీ సచ్చిదానంద తపోవన అధిపతులు శ్రీ శ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామి వార్లతో పాటు, మరో 24 మంది ప్రముఖ పండితులు పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. ఈ నెల 28 నుండి నవంబర్ 3 వరకు 7 రోజులు పాటు బ్రహ్మసత్రాన్ని నిర్వహిస్తామని అందుకు గాను రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలి వస్తారన్నారు. స్వామివారి కార్యక్రమాలు ఉదయం ప్రస్థానత్రయ భాష్య ప్రవచనములు, సాయంత్రం శ్రీమద్భాగవత ఉపన్యాసాలు, భాష్య,చతుర్వేద, శ్రీమద్భాత పారాయణలు, ప్రకరణ గంధముల,వాద గ్రంధముల, సనత్సు జాతీయాది గ్రంథముల పారాయణలు, సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. ఈనెల 28న ఉదయం గురు వందనం, బ్రహ్మ సత్రం ప్రారంభమవుతాయని జిల్లా కలెక్టర్ కు



నిర్వహకులు దువ్వూరి లక్ష్మినారాయణ సోమయాజులు,దువ్వూరి సురేష్, నవుడూరి బాచీలు వివరించారు. కంచి కామకోటి 68 పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి స్వామివారి పర్యవేక్షణలో 1937లో ముక్కామల గ్రామంలో మొదటి బ్రహ్మ సత్ర మహోత్సవాల జరిగాయని, 85 ఏళ్ల తర్వాత ముక్కామల గ్రామంలో ద్వితీయ బ్రహ్మ సత్ర మహోత్సవం జరగటం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. బయో టాయిలెట్స్, అన్ఇన్ ట్రప్డ్ పవర్ సప్లయి, మెడికల్ క్యాంపు, పార్కింగ్ స్థలంలో లెవిలింగ్ పనులు చేయించాలని కలెక్టర్కు వివరించారు. దీనిపై కలెక్టర్ హిమాన్శు శుక్లా మాట్లాడుతూ గురువారం ఉదయం అమలాపురం కలెక్టర్ కార్యాలయంలో నిర్వాహకులతో బ్రహ్మసత్ర మహోత్సవాలపై సమావేశం నిర్వహిస్తామన్నారు. ఇక్కడ అవసరమైన ఏర్పాట్లను శరవేగంతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇస్తామన్నారు. ఆయన వెంట ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, తహసీల్దార్ ఎల్. జోసఫ్, ఎస్సై ఎ. చైతన్యకుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వరద ప్రభావిత గ్రామాల్లోని ప్రజలకు పైహారం, ప్యాకేజి ఇవ్వాలి

### - సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ

వి ఆర్ పురం, అక్టోబర్19, ప్రభాతవార్త : పోలవరం ప్రాజక్ట్ నిర్మాణం మూలంగా 2022 వరదలకు, వరద ప్రభావంలో చిక్కుకున్న గ్రామాలన్నింటిని కాంటూరు లెక్కలతో సంభంధం లేకుండా ముంపులో చేర్చి, ప్రజలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి, పునరావాసం, ఈతరాత్రా పరిహారాలన్ని కల్పించాలని, సిపిఎం జిల్లా కమిటి సభ్యులు పూనెం సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పోలవరం నిర్వాసితుల సమశ్యల పరిష్కారం కై సిపిఎం ఆద్వర్యంలో ర్యాలి, ధర్నా కార్యక్రమం నిర్వహించారు. రేఖపల్లిలోని సిపిఎం కార్యాలయం నుండి నిర్వాసితులు ఎర్ర జండాలు చేతబూని నినాదాలు చేస్తు, తహసీల్దార్ కార్యాలయానికి చేరుకొని అక్కడ ధర్నా నిర్వహించారు. ఈ సంధర్భంగా సిపిఎం జిల్లా నాయకులు సత్యనారాయణ నిర్వాసితులనుద్దేశించి మాట్లాడారు. పోలవరం ప్రాజక్ట్ నిర్మాణం కోసం సర్వం త్యాగం చేస్తున్న ముంపు వాసులను రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్షం చేస్తుందన్నారు. 41.15 కాంటూర్ పరిధిలోని నిర్వాసితులకు ముఖ్యమంత్రి ప్రకటించిన విధంగా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ 10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంటూరు లెక్జలతో సంబందం లేకుండా మండలం మొత్తం యూనిట్ చేసి అర్ అండ్ అర్ ప్యాకేజీ ఇవ్వాలన్నారు. నిర్వాసితులు ఊరు వదిలి వెళ్ళే నాటికి 18 స.నిండిన యువతకు అర్ అండ్ అర్ ప్యాకేజీ పది లక్షల రూపాయలు ఇవ్వాలని, రూ. 1. లక్షా 15 వేలు ఇచ్చిన భూములకు రూ.3.లక్షల 85 వేలు రూపాయలు



ఇవ్వాలన్నారు. 41.15 కాంటూరు ప్రరిదిలోని ప్రజలకు కల్పిస్తున్న పునరావాస కాలనీల్లో, కాలనీల నిర్మాణం, అంగన్ వాడి కేంద్రాలు, డ్రైనేజీలు, విద్యుత్, రోడ్లు, మంచినీరు అన్ని సౌకర్యం త్వరగా పూర్తి చేయాలన్నారు. అన్నవరం వాగు ఇటివల నిర్మించిన తాత్కాలిక చప్టాతోనే కాలం వెళ్ళదీయకుండా, హై లెవెల్ బ్రిడ్జికి నిధులు మంజూరు చేసి నిర్మించాలన్నారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ శ్రీధర్ కు వారు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కారం లక్ష్మి, సిపిఎం మండల కార్యదర్శి సోయం చిన్నబాబు, సిపిఎం మండల నాయకులు పంకు సత్తిబాబు, కారం సుందరయ్య, కారం సత్తిబాబు, కుంజా నాగిరెడ్డి, శ్రీరామూర్తి, కాంతారావు, చిక్కాల రామారావు, సవలం దారయ్య, పూనెం సరోజినీ, కారం బుచ్చమ్మ, వెట్టి లక్ష్మి, సిపిఎం నాయజులు, కార్యకర్తలు, వరద పాల్గొన్నారు

## పంచాయతీ నిధులు పక్కదారి మళ్లించి అభివృద్ధిని కుంటుపరుస్తున్న వైసిపి అనైతిక పాలన

### మండల అధ్యక్షులు కారం సురేష్ బాబు,

రంపచోడవరం అక్టోబర్ 19 ప్రభాత వార్త : అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ రంపచోడవరం మండలం పోక్స్ పేట పంచాయతీ జాతీయ ఉపాధి హామీ కొరకు గ్రామసభ ఏర్పాటు చేయడం జరిగినది. రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ నిధులు పక్కదారి మళ్లించి పంచాయతీలను స్మశానంగా, సర్పంచులకు కాటికాపర్లుగా చేసి అభివృద్ధిని కుంటుపడటం వైసిపి అనైతిక పాలనకు నిదర్శమని పంచాయతీలో మూడు సంవత్సరాల్లో ఒక్క సీసీ రోడ్డు లేదు, డ్రైనేజీలు లేవు, విద్యుత్ దీపాలు లేవు, కేంద్ర ప్రభుత్వం పంచాయతీ అభివృద్ధి కొరకు నిధులు విడుదల చేస్తే రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాల పేరు చెప్పి పక్కదారి మళ్లించి అభివృద్ధికి నోచుకోలేని పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఉందని ఈరోజుకి రాష్ట్రానికి మూడుముక్కలాటలాడుతూ రాష్ట్రానికి రాజధాని లేదు పేదవాడికి ఉండటానికి ఇల్లు మంజూరు చేయని పరిస్థితుల్లో ఉందని కేంద్ర ప్రభుత్వం ద్వారా పంచాయతీలకు ఇంటింటికి కులాయి ఏర్పాటు చేస్తే రాష్ట్ర ప్రభుత్వం కార్బండాలకు రంగులు వేసుకుంటూ చెప్పుకోవడం జరుగుతుందని ఇకనైనా కళ్ళు తెరిచి పక్కదారి మళ్లించిన



పంచాయతీ నిధులు విడుదల చేసి పంచాయతీల అభివృద్ధికి పాటుపడాలని లేనియెడల రాబోయేది చంద్రన్న రాజ్యమని సంక్షేమ అభివృద్ధికి ముందుకు తీసుకెళుతుందని మండల టిడిపి అధ్యక్షులు కారం సురేష్ బాబు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ, సర్పంచ్, వార్డ్ మెంబర్లు పాలకవర్గ సభ్యులు, ఎన్ ఆర్ జి ఎస్ సిబ్బంది, వెలుగు సిబ్బంది, డ్వాక్రా మహిళలు, వాలంటీర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మలేరియా నియంత్రణలో గంబుజియా చేపపిల్లలు

రాజవొమ్మంగి, అక్టోబర్ 19, ప్రభాతవార్త : మలేరియా నిర్మూలనలో భాగంగా దోమల గ్రుడ్డు దశలో నియంత్రణకు గంబుజియా చేపపిల్లలను ఇస్తున్నట్లు డి.ఎం.ఓ దాడి.కృష్ణమూర్తి తెలిపారని మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ చీడిపల్లి.ప్రసాద్ అన్నారు. బుధవారం డి.ఎం.ఓ ను కలిసామని ప్రసాద్ తెలిపారు. లబ్బర్తి, చెరుకుంపాలెం, బడదనాంపల్లి, ఉర్లాకులపాడు, సింగంపల్లి, దూసరపాము గ్రామాల్లో గల చెరువుల్లో 1,025 చేపపిల్లలను వేయడం జరుగుతుందని ప్రసాద్ వెల్లడించారు, దోమతెరలు అవసరమని డి.ఎం.ఓ తెలిపామన్నారు. దోమలమందు పిచికారి పట్ల డి.ఎం.ఓ అభినందించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎం.ఓ రామకృష్ణ, ఎం.టి.ఎస్ సోమరాజురెడ్డి, డి.సి చంటిబాబు,వేణుగోపాల స్వామి, రమణమ్మ పాల్గొన్నారు..



## బాణసంచా తయారీ, విక్రయాల్లో నిబంధనలు కచ్చితంగా పాటించాలి...

### - ఉల్లంఘిస్తే కఠిన చర్యలు:ఎస్సై శోభన్ కుమార్..

శంఖవరం అక్టోబర్ 19 ప్రభాతవార్త : దీపావళి సందర్భంగా బాణసంచా తయారీ, విక్రయాల్లో రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా పాటించాలని.ఎవరైనా ఉల్లంఘనలకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని, కేసులు నమోదు చేయనున్నట్లు అన్నవరం ఎస్సై శోభన్ కుమార్ తెలిపారు.మండలం లోని దీపావళి సంధర్భంగా నిర్వహించే దుకాణాలు బుధవారం మండల తహశీల్దార్ సుబ్రహ్మణ్యం, ఎస్సై శోభన్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ దీపావళి పండగ నేపథ్యంలో బాణసంచా తయారీ, విక్రయాలకు ఇచ్చే తాత్కాలిక లైసెన్సులు, విక్రయాల సందర్భంగా దుకాణ యజమానులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, . ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విక్రయాలు జరపొచ్చన్నారు. దుకాణాలు ఏర్పాటుచేసేందుకు అనువైన స్థలాలలు ఉండాలి అని.. విక్రయాలు సజావుగా సాగేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. దుకాణానికి దుకాణానికి మధ్య కచ్చితంగా మూడు మీటర్ల దూరం ఉండాలని.. ఒక క్లస్టర్లో గరిష్టంగా 50 దుకాణాలు మాత్రమే ఏర్పాటు చేసేందుకు అవకాశముందన్నారు. అధికారులు మార్కు చేసి ఇచ్చిన చోట మాత్రమే దుకాణాలు ఏర్పాటుచేసుకోవాల్సి ఉంటుందన్నారు. అగ్నిమాపక వాహనాలు, అంబులెన్సులు వంటివి వచ్చి వెళ్లేందుకు అనువుగా రహదారులు ఉండేలా చూడాలన్నారు. విక్రయాలు జరిపే చోట అగ్ని ప్రమాదాలు చోటుచేసుకోకుండా పటిష్ట



జాగ్రత్తలు తీసుకోవాలని.. ప్రతి షాపు వద్ద ఇసుక బకెట్లు, డ్రమ్ములతో నీరు వంటివి ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ప్రతి దుకాణం వద్ద నో స్మోక్ బోర్డులు ఏర్పాటుచేయాలన్నారు. డబాణసంచా తయారీ, విక్రయ కేంద్రాల్లో చిన్నపిల్లలను పనిలో పెట్టకూడదని.. ఎవరైనా నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవన్నారు. రాత్రి పది గంటల తర్వాత ప్రజలు ఎవరూ శబ్దం వచ్చే బాణసంచా ఉపయోగించకూడదని వెల్లడించారు. ప్రజా ప్రయోజనాల కోసం నిర్దేశించిన ఈ నిబంధలను పాటిస్తూ ప్రజలు ఆనందోత్సాహాలతో పండగ జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ కె సుబ్రహ్మణ్యం, పోలీస్, విపత్తు నిర్వహణ తదితర శాఖల అధికారులు,వి ఆర్ ఓ లు పాల్గొన్నారు.

## కాకినాడ నుండి వారణాసి కి నూతన రైలు సౌకర్యం కల్పించండి.

### - రైల్వే బోర్డు చైర్మన్ను కోరిన ఎంపీ వంగా గీత

కాకినాడ సిటీ, అక్టోబర్ 19,( ప్రభాతవార్త) కాకినాడ పార్లమెంట్ సభ్యురాలు వంగా గీతా విశ్వనాథ్ రైల్వే బోర్డు చైర్మన్ ఎస్ హెచ్ . వినయ్ కుమార్ త్రిపాటిను ఢిల్లీ లో కలిసి కాకినాడ టు వారణాసి వయా(జోథ్ పూర్ , బిల్లాడి,కలకత్తా) మీదుగా నూతన రైలు సౌకర్యం ఏర్పాటు చేయవలసినదిగా కోరారు.అదేవిదంగా పిఠాపురం రైల్వే స్టేషన్ నందు జన్మభూమి సూపర్ ఫాస్ట్ రత్నాచల్ సూపర్ ఫాస్ట్ ను, గొల్లప్రోలు స్టేషన్ నందు బొకోరో ఎక్స్ ప్రెస్ సింహాద్రి ఎక్స్ ప్రెస్ విశాఖపట్నం, విజయవాడ వచ్చు ఫాస్ట్ పాసింజర్ ను, సామర్లకోట రైల్వే స్టేషన్ నందు,నాందేడ్ ఎక్స్ ప్రెస్,కోరమండల్ ఎక్స్ ప్రెస్,కోకనాడ ఎక్స్ ప్రెస్ తుని రైల్వే స్టేషన్ నందు ఏపీ ఎక్స్ ప్రెస్, ఎల్.టీ.టీ ఎక్స్ ప్రెస్ అన్నవరం రైల్వే స్టేషన్ నందు కోణార్క్ ఎక్స్ ప్రెస్ లు స్టాపేజులు ఇవ్వవలసిందిగా కోరారు. కాకినాడ నుండి నూతనముగా అభివృద్ధి చెందుతున్న సెజ్ ఏరియా మీదుగా ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం వరకు ఫాస్ట్ పాసింజర్ నూతన రైలు రైలు సౌకర్యం కోరారు. పార్లమెంటు పరిధిలో ఉన్న రైల్వే స్టేషన్ అన్నియు అభివృద్ధి చేయవలసిందిగా కోరారు.



Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

